





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States









# మారిటైమ్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

**● మారిటైమ్ పాలసీ -2024 లక్ష్యం ● సుదీర్ఘతీర ప్రాంతాన్ని సద్వినియోగం చేద్దాం : ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి, నవంబర్ 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకునేలా ఏపీని మారిటైమ్ హబ్‌గా తీర్చిదిద్దాలని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 1,053 కి.మీ పొడవైన తీరప్రాంతాన్ని ప్రభావితం చేస్తూ ప్రపంచ స్థాయి సముద్ర తీర రాష్ట్రంగా మారిటైమ్ పాలసీని రూపొందించాలని అన్నారు. బుధవారం సచివాలయంలో దీనిపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి ఏపీని "వరల్డ్ క్లాస్ మారిటైమ్ స్టేట్‌గా, వినూత్న విధానాలతో తీరప్రాంతాన్ని అభివృద్ధి చేయడం, మౌలిక వసతుల కల్పన, సమర్థవంతమైన పాలన ద్వారా సుస్థిర ఆర్థిక వృద్ధి సాధించడం" రాష్ట్ర విజన్‌గా పేర్కొన్నారు.

**మారిటైమ్ పాలసీలో నాలుగు ముఖ్యాంశాలు :** పోర్ట్ డెవలప్‌మెంట్, ప్రొట్ ప్రాక్సిమల్ ఏరియా డెవలప్‌మెంట్, షిప్ బిల్డింగ్ క్లస్టర్, అనుబంధ సముద్ర కార్యకలాపాలు.. ఇలా నాలుగు ముఖ్య ప్రతిపాదిత అంశాలు మారిటైమ్ పాలసీలో పొందుపరుస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి అంశం కింద ఫోకస్ ప్రాంతాలు గుర్తించామని చెప్పారు.

**మారిటైమ్ హబ్ కోసం ముఖ్యమంత్రి ఆదేశాలు :** 1.హబ్, స్పోక్ మోడల్‌ను స్వీకరించడం ద్వారా హై కెపాసిటీ పోర్టుల అభివృద్ధిపై దృష్టి పెట్టండం. 2. పోర్ట్ ప్రాక్సిమల్ ప్రాంతాలు పరిశ్రమలు, R&B, టూరిజం శాఖతో అనుసంధానించడం. 3.భవిష్యత్తు అభివృద్ధి కోసం రాష్ట్రంలోని మూడు పారిశ్రామిక కారిడార్లను లింక్ చేయడం. 4. ఏదైనా మౌలిక వసతుల కల్పన కోసం ప్రజలను భాగస్వాములను చేయడం. 5.ఫిషింగ్ హార్బర్లు, పోర్ట్‌ల అభివృద్ధి కోసం P4 మోడల్‌ను ప్రోత్సహించడం. 6. గ్లోబల్ స్థాయి సంస్థలు రాష్ట్రంలో నౌకానిర్మాణం, ఓడల మరమ్మతుల పరిశ్రమలు నెలకొల్పేలా ఆకర్షించడం. 7. ఆర్‌ఓ-ఆర్‌ఓ, ఆర్‌ఓ-పాక్స్ సేవలతో సహా అంతర్గత జలమార్గాల కోసం హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేయడం. 8. సముద్ర రంగంలో పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలను ఏకీకృతం చేయడం. 9. ఏపీలో మారిటైన్ యూనివర్సిటీ స్థాపించడానికి అందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, పరిశోధన తదితర అంశాలలో తోడ్పాటు కోసం ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ (IMU), జజుమీా, IITలను భాగస్వాములుగా చేసుకోవడం. 10. ఈ రంగంలో సంస్కరణల ద్వారా ఆర్బిట్రేషన్, డిస్ప్యూట్ రిజల్యూషన్ మెకానిజం కొరకు ఉత్తమ పద్ధతులను ప్రవేశపెట్టడం. ఈ లక్ష్యాలను సాధించడానికి ఏపీ మారిటైమ్ బోర్డును బలోపేతం వంటివి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. క్రూయిజ్ టెర్మినల్స్, ఫ్లోటెల్స్ వంటి వాటితో మారిటైమ్ టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. అలాగే, క్లీన్ ఎనర్జీ వినియోగించి స్వయం సమృద్ధి సాధించేలా పోర్టులను తీర్చిదిద్దాలన్నారు.

**ఎక్సిమ్ కార్గోలో రాష్ట్రం మొదటి స్థానం :** రాష్ట్రం ప్రస్తుతం నాన్ మేజర్ పోర్టుల కేటగిరీలో ఎక్సిమ్ కార్గో హ్యాండిల్‌లో 16% వృద్ధితో దేశంలో రెండవ ర్యాంకు సాధించిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 15.89 లక్షల కోట్ల జీఎస్డీపీ సాధిస్తామని అంచనా వేశామన్నారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో గత ఆర్థిక సంవత్సరానికి గాను 32% వృద్ధితో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. 2023-24 సంవత్సరం జాతీయ జీడీపీలో రాష్ట్ర వాటా 4.84 శాతంగా ఉందన్నారు.

**అటు పోర్టులు - ఇటు ఫిషింగ్ హార్బర్లు :** రాష్ట్రంలో ప్రస్తుతం మేజర్ పోర్టు విశాఖపట్నంతో సహా, నాన్ మేజర్ పోర్టులు 5, నిర్మాణంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ పోర్టులు 4, నోటిఫై చేసిన పోర్టులు 7 వరకు ఉన్నాయి. ఫిషింగ్ హార్బర్లు ఫేజ్ -1 కింద రాష్ట్రంలో జువ్వలదిన్నె, ఉప్పాడ, నిజాంపట్నం, మచిలీపట్నంలో నిర్మాణ దశలో ఉండగా, ఫేజ్-2 కింద బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (అనకాపల్లి), కొత్తపట్నం (ప్రకాశం), ఓడరేవు (బాపట్ల), బియ్యపుతిప్ప (పశ్చిమగోదావరి), మంచినీళ్లపేట (శ్రీకాకుళం) ఫిషింగ్ హార్బర్లు ప్రతిపాదన దశలో ఉన్నాయి. ఏపీ పోర్టు పాలసీ-2015లో పోర్టుల అభివృద్ధి, ఉత్తర-మధ్య భారతానికి సరుకు రవాణా, ప్రైవేట్ సెక్టార్‌కు ప్రోత్సాహం, పోటీ వాతావరణం, పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగింది. ఈసారి ఇంతకుమించేలా మారిటైమ్ పాలసీ-2024ని తీర్చిదిద్ది తుదిరూపం ఇచ్చే పనిలో అధికారులు ఉన్నారు.

# జల్ జీవన్ మిషన్ పథకాన్ని సమర్థంగా అమలు చేస్తాము... సహకరించండి

**● ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి విజ్ఞప్తి చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



**న్యూఢిల్లీ,నవంబర్ 27 (వార్తాప్రభ) :** దేశంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరు ఇవ్వాలనే బలమైన సంకల్పంతో రూపొందించిన జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం గాలి కొదిలేసిందని, కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి తెలియచేశారు. జల్ జీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవ డంలో రాష్ట్ర విజన్ ను ప్రధాని ఎదుట ఉంచారు. ఆంధ్రప్రదేశ్ లోని మారుమూల గ్రామాల్లో సైతం ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందించే జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.23 వేల కోట్లను కేటాయిస్తే, దానిలో కేవలం రూ.2 వేల కోట్లను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరాలను మోడీ కి తెలిపారు. ఖర్చు చేసిన నిధుల వల్ల పూర్తయిన పనులు కూడా ఏ మాత్రం ప్రయోజనం లేకుండా, నాసిరకంగా చేశారని పేర్కొన్నారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటనలో భాగంగా జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులను వరుసగా కలిసి రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర పెద్దల ముందు ఉంచిన పవన్ కళ్యాణ్ బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలకమైన అంశాలను ప్రధాని మోదీ కి వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గ ప్రధాన మంత్రి తో మాట్లాడుతూ "జల్ జీవన్ మిషన్ ద్వారా గత ప్రభుత్వంలో పూర్తయిన పనుల్లో ఏ మాత్రం ప్రయోజనం లేదు. పనుల కోసం ఖర్చు చేసిన నిధులు సైతం పథక లక్ష్యాలకు దూరంగా ఉన్నాయి. దీనివల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం అందలేదు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో చేసిన పథకం పనులను తగిన విధంగా ఉపయోగించుకొని, జల్ జీవన్ మిషన్ ఆశయాలకు తగినట్లుగా కొత్తగా పనుల్ని మొదలుపెట్టేందుకు సంపూర్ణ డీపీఆర్ ను తయారు చేసింది. పథకం ద్వారా గ్రామీణులందరికీ 24 గంటల స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా, ఎలా ముందుకు వెళ్లాలనే పూర్తి ప్రణాళికతో దీన్ని రూపొందించాం. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన అదనపు నిధులను కేంద్రం సానుకూల దృక్పథంతో మంజూరు చేయాలని కోరుతున్నాం. దీనివల్ల రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్య లేకుండా చూడాలనేది మా ఆశయం" అని విజ్ఞప్తి చేశారు

# సుప్రీంకోర్టులో ఇవిఎంలపై కెఎ పాల్ పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ,నవంబర్ 27 (వార్తాప్రభ) :** దేశంలో నిర్వహించే ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఇవిఎం)లకు బదులుగా పేపర్ బ్యాలెట్‌ను పునరుద్ధరించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ పిబి వరాలేతో కూడిన ధర్మాసనం విచారించింది. చంద్రబాబు, జగన్ వంటి నేతలు కూడా ఇవిఎంల ట్యాంపరింగ్‌ను ప్రశ్నించారని వాదనల సందర్భంగా కెఎ పాల్ పేర్కొన్నారు. అమెరికా వంటి దేశాలు బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నాయని, అదే పద్ధతిని ఇక్కడ కూడా పునరుద్ధరించాలని కోరారు. ఇవిఎంలు ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. పలు రాజకీయ పార్టీలు, నేతలు కూడా తన వైఖరికి మద్దతు ఇస్తున్నారని పాల్ తెలిపారు. తన వద్ద అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని డాక్టర్ పాల్ పేర్కొన్నారు. తొమ్మిది వేల కోట్లు, వంద కోట్ల డాలర్లకు పైగా నగదు, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం ఈ ఏడాది జూన్ లో ప్రకటించిందని, దాని పర్యవసానం ఏమిటని?... ఇప్పటికే గత ముగ్గురు ఎన్నికల కమిషనర్లను కలిసి ఆధారాలు అందజేశామన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ చేస్తారని డాక్టర్ పాల్ పేర్కొన్నారు. ఆరు ప్రధాన పార్టీలకు 12 వందల కోట్లు ఒక వ్యాపారవేత్త ఇచ్చారని వారు పేరు చెప్పడానికి ఇష్టపడటం లేదని ఆయన అన్నారు. పలువురు రాజకీయపార్టీల నేతలు కూడా ఇవిఎం ఓటింగ్‌పై అనుమానాలు వ్యక్తం చేశారన్నారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. రాజకీయపార్టీ నేతలు వాళ్లు ఓడిపోయినప్పుడు ఇవిఎంలు ట్యాంపరింగ్ అంటారు. గెలిస్తే వాటి ప్రస్తావన చేయరు. దీనిని ఎలా చూడాలి? ఈ పిటిషన్ కొట్టివేస్తున్నాం. ఇలాంటివి వాదించే ప్రదేశం ఇది కాదు' అని పేర్కొన్నారు.

# గ్రామ గ్రామాన బాల్యవివాహాలపై అవగాహన కల్పించండి -న్యాయమూర్తి శ్రీమతి లక్ష్మీరాజ్యం



**నందిగామ,నవంబర్ 27 (వార్తాప్రభ) :** బాల్య వివాహ నిరోధక చట్టం 2006ను అతిక్రమించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని న్యాయమూర్తి శ్రీమతి లక్ష్మిరాజ్యం తెలిపారు. బుధవారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్ నందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నండ్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షున బాలవివాహ ముక్తభారత్ ప్రోగ్రాం లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి శ్రీమతి లక్ష్మిరాజ్యం మాట్లాడుతూ బాల్య వివాహాలపై గ్రామ గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని మండల లీగల్ సేల్ అథారిటీ వారిని, న్యాయవాదులను కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సెక్రెటరీ అద్దంకి మణిబాబు, సంయుక్త కార్యదర్శి ఎక్కిరాల హనుమంతరావు, గింజుపల్లి రమేష్, ఆజాద్, కొమ్మినేని మౌళేశ్వరరావు, తుళ్లూరు విశ్వేశ్వరరావు, నూతక్కి తారా సింగ్, దున్న కోటేశ్వరరావు, మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం కరుణకుమారి, వెంకటరావమ్మ, శ్రీలత తదితర అంగన్వాడి టీచర్స్ వర్కర్స్ పాల్గొన్నారు.

# వృద్ధులకు సకాలంలో పెన్షన్ లు ఏవీ: కేటీఆర్

**పింఛన్ల కోసం వృద్ధుల ధర్నాపై**

**'ఎక్స్' వేదికగా స్పందించిన కేటీఆర్**

**హైదరాబాద్,నవంబర్ 27 (వార్తాప్రభ) :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో వృద్ధులు పింఛన్ల కోసం రోడ్డెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల పింఛన్ల పంపిణీలో జాప్యం జరుగుతుందని వృద్ధులు ధర్నాకు దిగారు. సమయానికి పింఛన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాపై కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఇలా అవుతుందని ఎవరు అనుకోలేదు. తెలంగాణాలో పింఛన్ల కోసం వృద్ధులు రోడ్డెక్కుతారని, టంచన్‌గా అకౌంట్లో పడే పైసలు ఆగిపోతాయని ఎవరూ అనుకోలేదని అన్నారు. మూసీ సుందరీకరణ కోసం లక్షా యాభై వేల కోట్లు వెదజల్లి కనికరం లేకుండా వృద్ధుల పెన్షన్ డబ్బులను ఆపుతారని ఎవరనుకున్నారు? అని కేటీఆర్ నిలదీశారు.

# ఇంజన్ విఫలమై తొమ్మిది మందితో సముద్రంలో నిలిచిపోయిన బోటు

**● యుద్ధప్రాతిపదికన చర్యలకు ఉపక్రమించిన విపత్తుల నిర్వహణ శాఖ ● సంయుక్త కృషితో 9 మంది ప్రాణాలు కాపాడిన ఆపద సహాయక బృందాలు ●రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా**




**అమరావతి,నవంబర్ 27 (వార్తాప్రభ) :** ఇంజన్ విఫలమై తిరుపతికి 35 కిలోమీటర్ల దూరంలో కృష్ణ పట్నం పోర్టుకు సమీపంలో నిలిచిపోయిన బోటును సురక్షితంగా వెనక్కు తీసుకురాగలిగామని రెవిన్యూ (భూ పరిపాలన, విపత్తుల నిర్వహణ, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, సర్వే సెటిల్ మెంట్) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. ఈ ఉదయం నుండి యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన చర్యలు సత్ ఫలితాలను ఇచ్చాయన్నారు. బోటులో చిక్కుకుపోయిన 9 మంది మత్స్య కారులను కాపాడి బోటును సురక్షితంగా ఒడ్డుకు చేర్చారని సిసోడియా వివరించారు. బుధవారం ఉదయం బోటు సముద్రంలో నిలిచిపోయిన విషయం కోస్ట్ గార్డ్, కృష్ణపట్నం ఓడరేవు అధికారులకు చేరగా వెంటనే అప్రమత్తమైన విపత్తుల నిర్వహణ శాఖ తదనుగుణ చర్యలకు ఉపక్రమించింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా వెంటనే రంగంలోకి దిగి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, కృష్ణపట్నం మెరైన్ హెడ్ కెప్టెన్ రజత్ తో మట్లాడారు. చిక్కుకుపోయిన మత్స్యకారులను రక్షించేందుకు, ఓడరేవు ప్రాంతం నుండి లోపలకు వెళ్లేందుకు డీజీ షిప్పింగ్ అనుమతి ఆవశ్యకతను జిల్లా కలెక్టర్, సిసోడియాకు వివరించారు. డిజి షిప్పింగ్ తో మాట్లాడిన సిసోడియా అవసరమైన అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు. తుఫాను కారణంగా వాతావరణం ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ ఎంతో శ్రమ కోర్చిన అధికారులు, సిబ్బంది ఎట్టకేలకు విజయవంతంగా తాడును పడవతో అనుసంధానించి ఒడ్డుకు చేర్చగలిగారు. సచివాలయం నుండి విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, అటు జిల్లా కలెక్టర్ సంయుక్త కృషి ఫలితంగా 9 మంది ప్రాణాలను కాపాడగలిగతారు.

# కళ్ళు ఎదుటే భూ కబ్జాలు.. తెలిసిన పట్టించుకోరు

- పెత్తనం అంతా ఖద్దరు చొక్కా లేదే
- రెవిన్యూ శాఖ తీరుపై అనుమానాలు
- పరాధీనంలో ప్రభుత్వ భూములు
- ఇళ్ల స్థలాలకు వ్యవసాయ రుణాలు




**కళ్ళ ఎదుట భూకబ్జాలు జరుగుతున్న పట్టించుకోని అధికార యంత్రాంగం తీరుకు నిదర్శనంగా అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నిలుస్తోంది. పాలకుల నిర్వాకం... అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ స్థలాలు కనుమరుగవుతున్నాయి. రెవిన్యూ నిఘా వ్యవస్థ మామూళ్ల ముసుగులో నిర్వీర్యం కావడంతో ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాలైన వాగులు, వంకలు యదేచుగా ఆక్రమించి సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. రెవిన్యూ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తూ తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడంపై స్థానిక నివాసులు మరియు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

(సి.రాజారెడ్డి)

రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం ఎంతో విలువైన ప్రభుత్వ భూములు అక్రమార్కుల చెరువులు చిక్కుకున్నాయి. ప్రభుత్వ భూములను అన్యాగ్రహం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని గతంలో అనేకసార్లు ఉన్నతాధికారులు తెలిపారు. అయినప్పటికీ భూ ఆక్రమణదారులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఆక్రమణదారులకు కూడా రెవిన్యూ వారు బాగా సహకరిస్తున్నట్టు ఆరోపణలు బలంగా ఉన్నాయి. మండలంలోని నల్లగుంటపల్లి గ్రామం కడప మరియు అన్నమయ్య జిల్లాను కలుపుతూ వెళ్తున్న జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములకు గిరాకీ పెరగడంతో.... అక్రమాలు భారీగా జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా ఎన్నో సంఘటనలు ఎన్నో కథనాలు మనకు కనిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు మనం చదవబోతున్న సంఘటన మాత్రం నా భూతో నా భవిష్యత్తు.... అన్న చందాగా, కొండలు, గుట్టలు, వాగులు, వంకలు, చెరువులను ఎవరో ఒకరికి కట్టబెట్టడం చూసాం తాము ఎంతో బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తిస్తున్నామన్న సంగతి పక్కన పెట్టేసి.... డబ్బు వేటలో పరితెగించిన రెవెన్యూ అవినీతి అధికారులు. ప్రభుత్వ భూములను ఖద్దర్ నాయకులకు కట్టబెట్టి కూలికెళ్తే కానీ డొక్కాడని నిరుపేదల నోరు కొట్టి... అవినీతి అక్రమాల చరిత్రలో తమకంటూ ఓ ప్రత్యేక పేజీని లిఖించుకున్నారు రామాపురం రెవిన్యూ యంత్రాంగం వారు. వివరాల్లోకి వెళితే నల్లగుట్టపల్లి పల్లి గ్రామ పొలంలోని 473 సర్వే నెంబర్లు 187.74 ఎకరాల విస్తీర్ణం గల ఈ భూమిని వీరబల్లి మండలం వంగిమళ్ళ పరిసర ప్రాంతాలలో పవర్ విగ్ ప్రాజెక్టు వెళ్ళుటకు దారికి కేటాయించినట్టు గతంలో ప్రభుత్వ అధికారి ఒక ఉత్తర్వులో తెలపారు. సదరు భూమి కిలోమీటర్ పొడవున ఉన్నందున అటుగా వెళుతున్న హైవే కి ఆనుకొని ఉన్న మిగులు భూమిని ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.అదే గ్రామ పొలంలోని 693 సర్వే నెంబర్ లోని భూమిని సదరు గ్రామస్తులు పశువుల మేపుకోవడానికి వినియోగించుకున్నటువంటి కొండను సైతం వదలకుండా కబ్జాదారులు కాజేసినట్టు సమాచారం, 557 సర్వే నెంబర్ లోని రాయచోటి కడప నేషనల్ హైవే గా ఉన్న సదరు భూమి కూడా ఆక్రమణదారుల వలలో చిక్కుకున్నట్టు సమాచారం, 519 సర్వే నెంబర్లు జగనన్న కాలనీకి పోను.... మిగిలిన భూమి మంచి గిరాకీ ఉండడంతో సదరు భూమిని కేటుగాళ్లు కబ్జా చేసినట్టు సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే వందల సంఖ్యలో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం అయినట్లు అనేక పత్రిక కథనాలు.... అనేక ఆరోపణలు.... అనేక కంప్లైంట్ లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకపోవడం గమనార్హం. 473 సర్వే నెంబర్లు పవర్ ప్రాజెక్టుకు సంబంధించి ఫోర్ లైన్ రోడ్డు వెళుతుండడంతో ఆ సర్వే నెంబర్లు మిగులు భూమికి మంచి గిరాకీ ఉండడంతో.... ఒక లీడర్ గా చలామణి అవుతున్న ఒక వ్యక్తి కబ్జా చేసి మామిడి మొక్కలు నాటినట్టు సమాచారం. ఇంత జరుగుతున్న ప్రస్తుతం ఎమ్మార్వో మరియు వీఆర్వో అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం అంతర్యం ఏమిటి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. దీనికంతటికి రాజకీయ ఒత్తిళ్లు కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. అక్కడ జరుగుతున్నటువంటి కబ్జా వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న స్థానిక వీఆర్వో గారు అటువైపు కన్నెత్తి చూడలేదు. ఇంత జరుగుతున్నా పాలకులు గానీ ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై అనేక సార్లు పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం పై అంతర్యం ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామాపురంలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్పు చేయకుండానే అధికారులను చెప్పు చేతుల్లో పెట్టుకుని ఎంచక్కా వెంచర్లు లాగ ఏర్పాటు చేసి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు వెంచర్నిర్వాహకులు. ఇదేమని ప్రశ్నించే అధికారులు లేకపోవడం చూస్తుంటే వారు అవినీతికి పాల్పడుతున్నారా.... లేక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా..... అన్నది అధికారులే తేల్చాల్సి ఉంది. గ్రామంలో 312, 329 ,592 ,593 ,594 అనేక సర్వే నెంబర్లలో హౌస్ సైట్ గా చలామణి అవుతున్న సదరు భూమికి స్థానిక ఎమ్మార్వో గారు వ్యవసాయ భూమిగా పాస్ పుస్తకాలు కొనసాగించడంతో వెంచర్నిర్వాహకులు బ్యాంకుల్లో తనకా పెట్టి లోన్లు తెచ్చుకున్నట్టు సమాచారం. సదరు భూమిపై వెంచర్నిర్వాహకులు బ్యాంకులో అప్పు కట్టకపోతే ప్లాట్లు కొనుగోలు చేసిన పలువురు లబ్ధిదారులు ఇబ్బంది పడతారని స్థానిక నాయకులు ఒక వర్గం వారు హెచ్చరిస్తున్నట్టు సమాచారం. ఇంత అవినీతి జరుగుతున్నా ఆక్రమణదాలకు హెచ్చరించాల్సింది పోయి... సహకరిస్తున్నది రెవిన్యూ వారు కాదా అనే స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు గ్రామంలోని 392 ,329 ,592 ,593 ,594 సర్వే నెంబర్లలోని హౌస్ సైట్లకు కూడా అగ్రికల్చర్ లోన్లు ఇవ్వడం అంతర్యం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ఒకరి స్వలాభం కోసం కాకుండా అక్కడ ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలను మరియు పశువుల కాపరులను, దృష్టిలో ఉంచుకొని ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు. దీనిపై అధికారులు ఆక్రమణదారులకు సహకరిస్తారో... లేదా ఆక్రముల నుంచి ప్రభుత్వ భూములను రక్షిస్తారో... ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.


## NAME CHANGE

I, GARIKAPATI ANIL KUMAR, S/o. SAMIYELU, Hindu, Aged about 38 Years, R/o D.No:4-171, Yanamadala Village, Nuzvid Mandal, Eluru District, Andhra Pradesh - 521201, do hereby solemnly affirm and sincerely state as follows: My Aadhar Card No: 3711 7304 3017. I hereby declare that My Daughter's Name is GARIKAPATI RATNA JYOTHI, Her Date of Birth is 06-06-2008. Her Aadhaar Card No: 5004 8267 8596. She studied I.C.S.E. (Class-X) (Unique ID: 8277282) at SEVENTH DAY ADVENTIST HIGHER SECONDARY SCHOOL, NUZVID. The C.I.S.C.E. Board, New Delhi issued my daughter's STATEMENT OF MARKS and PASS CERTIFICATE. In that Certificates My Daughter name was Wrongly mentioned as GARIKAPATI RATNA JYOTHI Instead of GARIKAPATI RATNA JYOTHI. I request to the C.I.S.C.E. Board, New Delhi Authorities to issue a New Certificate to My Daughter's with Correct Name as GARIKAPATI RATNA JYOTHI.

**By. Garikapati Anil Kumar.**

# ధాన్యం కొనుగోలు లో రైతులను ఇబ్బంది పెట్టొద్దు





● అధికారులకు కలెక్టర్ సూచన

పెడన,నవంబర్ 27 (వార్తాప్రభ) : ధాన్యం సేకరణలో రైతుల మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బుధవారం గూడూరు మండలం రాయవరం అడ్డరోడ్డు వద్ద ధాన్యం ఆరబెట్టిన రైతులతో మాట్లాడి ధాన్యం విక్రయంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు మాగంటి బాపూజీ రంగబాబు నాగమల్లేశ్వ రరావు తదితరులు ఈనెల 25న కోత కోశామని గూడూరు మండలంలో దగ్గర్లో మిల్లులకు ధాన్యం తోలామని అయితే ఆన్లైన్ ఇంకా చేయలేదని తెలుపగా కలెక్టర్ సంబంధిత మిల్లుల కస్టోడియన్ అధికారులతో మాట్లాడి వెంటనే ఆన్లైన్ చేయించాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గూడూరు మండలంలోని తరకటూరుపాలెంలో గోమతి రైస్ మిల్ ఆకస్మికంగా సందర్శించి ధాన్యం సేకరణ గురించి మిల్లర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు మిషన్లతో కోత కోయించడం వల్ల ఒకేసారి ఎక్కువ పరిమాణంలో ధాన్యం మిల్లులకు తరలిస్తున్నారని, మిల్లు కెపాసిటీ బట్టి ధాన్యం స్వీకరిస్తున్నామని ఎక్నాలెడ్జ్మెంట్ పెండింగ్ లేదని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ రెండున్నర కోట్లు కాగా ఇప్పటి వరకు 80 లక్షల విలువైన ధాన్యం ప్రొక్యూర్ చేసినట్లు మిల్లర్ కలెక్టర్ కు వివరించారు. కష్టం మిల్లింగ్ డెలివరీ చేస్తున్నారా అని ప్రశ్నించడంతోవెబ్సైట్ సమస్య ఉందని, వెబ్ సైట్ ఓపెన్ కాగానే బియ్యం ఉత్పత్తి ప్రారంభిస్తామని మిల్లరు తెలిపారు. సంబంధిత రెవిన్యూ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రక్తదానంతో ప్రాణదానం..



కాకినాడ,నవంబర్ 27 (వార్తాప్రభ) : రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చునని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పేదవారికోసం సెలిన్ సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం రమణయ్య పేట శ్రీ కన్వెన్షన్ హాలులో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన మరియు దూర ప్రాంతాల్లో రక్తం అందుబాటులో ఉండకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు పోతున్నాయని ఈ మహత్తర కార్యక్రమం సెలిన్ సోషల్ వెల్ ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమస్యను గుర్తించి, రక్తదాన యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనే ప్రతి రక్తదాతకు సెలిన్ సోషల్ వెల్ఫేర్ సంస్థ తరఫున ఒక సంవత్సరం కాలానికి రూ. 1 లక్ష వరకు ప్రమాద బీమా పత్రం అందజేశారు.సంస్థ వ్యవస్థాపకులు సెలిన్ మాట్లాడుతూ, "రక్తదానం చేయడం ద్వారా మనం ఒకరికి ప్రాణదాతలుగా మారుతామన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రక్తం అందుబాటులో లేకపోవడం ఎంతో బాధాకరమని అందుకే ఈ శిబిరం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యం" అన్నారు.ప్రజలు ఈ రక్తదానంలో భాగస్వామ్యం కావాలని, రక్తదానం చేసి ప్రాణాలను రక్షించాలని సెలిన్ సోషల్ వెల్ఫేర్ సంస్థ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# డి.పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీ కి వన్ సమారాధన

● మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన సదస్సు



కాకినాడ,నవంబర్ 27 (వార్తాప్రభ) : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (డి పిఎంపి అసోసియేషన్) కాకినాడ సిటీ రూరల్ పెదపూడి మండలాల ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారిచే కాకినాడ విజయ సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో కార్తీక వన సమారాధన మహోత్సవం జరిగినది. మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ అరుణ్ కుమార్ విచ్చేసి వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించినారు. కాకినాడ సిటీ అధ్యక్షులు సిహెచ్ .వీరకొండలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కేఎస్. ప్రసాద్, సెక్రెటరీ తానిషా, కాకినాడ జిల్లా జాయింట్ సెక్రెటరీ మడక సత్యనారాయణ, కాకినాడ సెక్రెటరీ కె. శ్రీనివాస్ కోనసీమ జిల్లా కార్యదర్శి మట్టా వీరబాబు కాజులూరు కరప మండల అధ్యక్షులు జె వి వి. సూర్యనారాయణమూర్తి సెక్రెటరీ ఆర్ .వినాయక కుమార్, యానం అధ్యక్షులు చిక్కాల శ్రీనివాస్, సెక్రెటరీ రాంబాబు, కాకినాడ కోశాధికారి రవికుమార్, తాళ్లరేవు సెక్రెటరీ రెహమాన్ షరీఫ్ సీనియర్ సభ్యులు కె.ఎస్.ఆచార్యులు, షేక్ బాబ్జి, కె.తాతారావు, పిఠాపురం అధ్యక్షులు సత్యనారాయణ, ఉప్పాడ అధ్యక్షులు రాజు ప్రసాద్ ,సీనియర్ సభ్యులు రేవు రాంబాబు, మార్కెటింగ్ మేనేజర్ నాగరాజు మొదలైన సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై ఘనంగా కార్తీక వన సమారాధన మహోత్సవం జరుపుకున్నారు.

# వేమిరెడ్డిపల్లి పాల సొసైటీ సందర్శించిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు



విస్సన్నపేట,నవంబర్ 27 (వార్తాప్రభ) : స్థానిక మండలం లోని కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు వేమిరెడ్డిపల్లి సొసైటీని సందర్శించారు. రైతు ఇంటి వద్దకే కృష్ణ మిల్క్ యూనియన్ అందించే ఫలాలు అనే నినాదంతో పాడి రైతులతో చైర్మన్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. పాడి రైతు కుటుంబాల సంక్షేమం కోసం ఎండనక వాననక చలి అనక రేయనకా పగలనక మిల్క్ యూనియన్ నిరంతరం పనిచేస్తుందన్నారు. పాడి రైతుల పాల అభివృద్ధికి తీసుకోవలసిన జాగ్రత్తలను పాల గిట్టుబాటు రేటు రావడానికి ప్రత్యామ్నాయ మార్గాలను సంఘం అభివృద్ధికి పాల దిగుబడి పెంచడానికి తగు సూచనలు అందించారు. పాడి పశువులకు కాల్షియం, సబ్సిడీ మీద అందించే సేమన్ ఉపయోగించుకుంటేనే పుట్టే దూడలు నాణ్యమైన మరియు ఆరోగ్యకరమైన సంతతి వృద్ధి చెందుతుందన్నారు ఆటో మిల్క్ యూనియన్ అనలైజర్ ఉపయోగాలను మినరల్ మిక్చర్ వాడటం వలన అధిక పాల దిగుబడి సాధించవచ్చని ఆయన చెప్పారు. ప్రతి రైతు తప్పనిసరిగా గేదెలకు బీమా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బుగూడెం ప్రెసిడెంట్ జువ్వ శ్రీనివాసరావు పాడి రైతు పూర్ణయ్య డిసెంబర్ ఒకటవ తారీకు నుంచి కేజీ ఫ్యాట్ కు 20 రూపాయలు పెంచినందుకు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులును పట్టు శాలువాతో సన్మానించారు.క్లస్టర్ W మేజర్ టి.సాంబశివ మూర్తి సంఘ అధ్యక్షులు రాయల రమాదేవి, చేపూరి కులందేవి పాలకవర్గ సభ్యులు, వేతన కార్యదర్శి జోగారావు, శ్రీనివాసరావు సూపర్వైజర్ ఎం.బాబు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నంలో జరిగిన బీసీ విద్యుత్ ఉద్యోగుల వన సమారాధన లో ప్రముఖ హైకోర్టు న్యాయవాది సి.శ్రీనివాస్ బాబా కి జరిగిన ఘన సన్మానం

–విజయవాడ,నవంబర్ 27 (వార్తాప్రభ) :

# కీ.శే. దొమ్మేటి వెంకటరెడ్డి,మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శనీయులు

● మంత్రి సుభాష్ చే దొమ్మేటి వెంకటరెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ



పి.గన్నవరం,నవంబర్ 27 (వార్తాప్రభ) : ప్రముఖ సంఘ సంస్కర్తలు,కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆవిష్కరించారు. పి.గన్నవరం మండలం నరేంద్రపురంలోని బల్లవంతెన దగ్గర ఏర్పాటు చేసిన శెట్టి బలిజ వన సమారాధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శెట్టిబలిజ జాతి కోసం అహర్నిశలు కృషి చేసిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి, అట్టడుగు వర్గాల స్త్రీల అభివృద్ధి,సామాజిక మార్పు కోసం పోరాటం చేసిన జ్యోతిరావు పూలే వంటి మాహనీయుల విగ్రహాలను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతమన్నారు. సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన తమ జాతి ప్రజలును సంస్కరించి విద్యావంతులు చేయడానికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలను మంత్రి సుభాష్ కొనియాడారు. స్వాతంత్రానికి ముందే శెట్టిబలిజ సంక్షేమ సంఘం స్థాపించి ఈ సంఘం ద్వారా పాఠశాలలు, గ్రంథాలయాలు, వయోజన విద్య,రాత్రి పాఠశాలలు నెలకొల్పి శెట్టిబలిజ జాతి అభ్యున్నత కోసం కృషి చేశారని కీర్తించారు. స్వాతంత్ర సంగ్రామంలో శెట్టిబలిజలతో ఒక సైన్యం ఏర్పాటు చేసి స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడం దేశం పట్ల దొమ్మేటి వెంకటరెడ్డి కున్న చిత్తశుద్ధిని మంత్రి సుభాష్ చాటి చెప్పారు. జాతి ఔన్నత్యం,సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో పుస్తకాలు,రచనలు చేసారని గుర్తు చేశారు. అలాగే సమాజంలో సామాజిక మార్పులు తెచ్చేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు నేటి యువతకు ఆదర్శమని మంత్రి శుభాష్ పేర్కొన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనలో, మహిళోద్ధరణ,స్త్రీల విద్య కోసం 'సత్య శోదక్ సమాజ్' ను పూణే లో స్థాపించి బాలికల విద్యను ప్రోత్సహించారన్నారు. అనంతరం శెట్టి బలిజ జాతి ఐక్యత కోసం ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధనలో పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం,సంఘ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు,దొంగ శ్రీను,కుడిపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి సుభాష్ ఎమ్మెల్యేగా గెలవాలని మొక్కుకున్న కుడుపూడి వెంకటేష్ అనే అభిమాని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును మంత్రి సుభాష్ సమక్షంలో తీర్చుకుని తన అభిమానాన్ని చాటుకున్నారు.

# అయ్యప్ప స్వామి ఇరుముడి సందర్భంగా అన్న ప్రసాద వితరణ



గన్నవరం,నవంబర్ 27 (వార్తాప్రభ) : గన్నవరం గ్రామంలో గణపతి సుబ్రహ్మణ్య సహిత కనకదుర్గ దేవి ఆలయంలో అయ్యప్ప స్వామి ఇరుముడి సందర్భంగా అన్న ప్రసాద వితరణ జరిగింది. గన్నవరం గ్రామంలో గణపతి సుబ్రహ్మణ్య సహిత కనకదుర్గ దేవి ఆలయంలో అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భవానీలు, అయ్యప్ప భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఎంతో నియమ నిష్ఠలతో అయ్యప్పస్వామిని ఆరాధిస్తున్న స్వామి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించడం తమకు సంతోషంగా ఉందని ఇరుముడి కట్టించుకున్న అయ్యప్ప స్వాములు తెలిపారు. అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భవానీలు, అయ్యప్ప భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఎంతో నియమ నిష్ఠలతో అయ్యప్పస్వామిని ఆరాధిస్తున్న స్వామి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించడం తమకు సంతోషంగా ఉందని ఇరుముడి కట్టించుకున్న అయ్యప్ప స్వాములు తెలిపారు.

# నమ్మి రాజీనామా చేయని వారే ఎక్కువ



విస్సన్నపేట,నవంబర్ 27 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో గ్రామ వాలంటీర్లను ఎన్నికల సమయంలో రాజీనామా చేయాలని నాటి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంత ఒత్తిడి చేసిన గెలిచేది కూటమి ప్రభుత్వం అని నమ్మి రాజీనామా చేయనివారే ఎక్కువగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతోంది. చంద్రన్న ప్రభుత్వం వస్తుంది 10 వేల రూపాయలు ప్రతినెల గౌరవ వేతనంగా ఇస్తారు అని నమ్మి ఆనాడు రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో కి అందించకుండా మొక్కవోని ధైర్యంతో ఉన్నవారే ఎక్కువమంది స్థానిక మండలంలో ఉన్నారన్నది సమాచారం. ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ప్రకారం ఎన్నికల కోడ్ సమయంలో పింఛన్ల పంపిణీ ప్రక్రియకు వాలంటీర్లు సేవలు అందించకూడదని ఆదేశాలు జారీ చేయటంతో నాడు వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడితులు కిడ్నీ వ్యాధిగ్రస్తులు తదితరులకు పింఛన్ పంపిణీ కార్యక్రమానికి దూరంగా ఉండటం జరిగింది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజులలో గ్రామ వాలంటీర్లకు వారిలో స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించేందుకు శిక్షణ ఇస్తామని ప్రతినెల పాతికవేల రూపాయలకు పైగా సంపాదించుకునే విధంగా అవకాశాలు కల్పిస్తామని నాడు చెప్పడం జరిగింది. ఆసుపత్రులలో వైద్య సేవలు పొందే వారికి వ్యవసాయ క్షేత్రాలలో నివాసం ఏర్పరచుకొని గ్రామాలకు దూరంగా ఉండే వారికి సైతం గ్రామ వాలంటీర్లు ప్రతినెలా ఒకటవ తేదీన సూర్యోదయానికి ముందే పింఛన్లు అందించి చిత్తశుద్ధితో పనిచేయడం సర్వత్రా తెలిసిందే.ఆనాటి నుండి ఈనాటి వరకు గ్రామ వాలంటరీ సోదర సోదరీమణులు తీపి వార్త కొరకు ఎదురుచూస్తున్నట్లు పలుచోట్ల వినిపిస్తుంది.

# నేడు కల్వరి గ్రాండ్ క్రిస్మస్ సెలిబ్రేషన్స్

● అంతర్జాతీయ సువార్త కుడు డా.పి.సతీష్ కుమార్ రాక




కాకినాడ,నవంబర్ 27 (వార్తాప్రభ) : కాకినాడ మెక్లారెన్ హైస్కూల్ మైదానంలో సాయంత్రం 6గంటలకు కల్వరి టెంపుల్ ఆధ్వర్యంలో కల్వరి గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ జరుపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు ,దైవ జనులు డాక్టర్ పి.సతీష్ కుమార్ క్రిస్మస్ సందేశాన్ని అందిస్తారని తెలిపారు.అలాగే కల్వరి టెంపుల్ సభ్యులచే క్రీస్తు జననం ఆనాటి చరిత్ర కళ్ళకు కట్టే విధంగా నాటికలు ప్రదర్శిస్తారని తెలిపారు.ప్రముఖ సంగీత కళాకారులు క్రిస్మస్ గీతాలు ఆలపిస్తారని అన్నారు.ఈ క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో కాకినాడ నగర,పరిసర ప్రాంతాలు ప్రజలు కదిలి రండి...కలసి రండి ...కుటుంబాలతో పాల్గొని జయప్రదం చేసి దైవ దీవెనలు పొందాలని కోరారు.

# నూజివీడులో ఆధార్ అప్డేట్ సెంటర్ ఒక్కటే ఉండడంతో ప్రజల కష్టాలు





నూజివీడు,నవంబర్ 27 (వార్తాప్రభ) : ఆధార్ కార్డు ప్రభుత్వ పథకాలు అన్నింటికీ అవసరం కావడంతో ఆధార్ కార్డులో ఉన్న తప్పులను సరి చేయించుకునేందుకు ప్రజలు ఆధార్ సెంటర్ కు పయనమయ్యారు. నూజివీడు పట్టణంలోని ఇండియన్ బ్యాంక్ వద్ద ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడంతో నూజివీడు పట్టణం, మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు తమ ఆధార్ కార్డును అప్డేట్ చేయించుకునేందుకు తరలివస్తున్నారు. ఆంధ్ర బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సెంటర్లో ఉన్నప్పటికీ సర్వర్లు పనిచేయకపోవడంతో ప్రజలు ఇండియన్ బ్యాంక్ లో ఉన్న ఆధార్ సెంటర్ ను ఆశ్రయిస్తున్నారు. నూజివీడులో ఆధార్ అప్డేట్ సెంటర్ ఒక్కటే ఉండడంతో ప్రజల కష్టాలు ఎక్కువయ్యాయి. ఇక్కడ ప్రతిరోజు 20 మందికి మాత్రమే ఆధార్ అప్డేట్ చేయడం జరుగుతుంది. దీంతో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ఇండియన్ బ్యాంకు వద్ద ఉన్న ఆధార్ సెంటర్ కు తరలివచ్చి క్యూ కడుతున్నారు. కొన్ని సందర్భాల్లో సర్వర్ పనిచేయకపోవడంతో సిబ్బంది, ప్రజల సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. కూలి పనులు మానుకుని, ఇంటి వద్ద అన్ని పనులు ఆపివేసి ఆధార్ సెంటర్ కు వస్తున్నప్పటికీ ఆధార్ అప్డేషన్ ఆలస్యం కావడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. మరి కొన్ని సందర్భాల్లో సర్వర్ పని చేయకపోవడంతో ఆధార్ సెంటర్ వద్ద పడాల్సిన దుస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆధార్ అప్డేట్ కోసం మరికొన్ని సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించాలని పలువురు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# బృంద స్ఫూర్తితో పనిచేసి కలెక్టరేట్ గౌరవం పెంచాలి

● ప్రభుత్వ ప్రాధాన్యాలు, ప్రజా అవసరాల మేరకు క్రమశిక్షణతో పనిచేయాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ,నవంబర్ 27 (వార్తాప్రభ) : ప్రభుత్వ ప్రాధాన్యాలు, ప్రజావసరాల మేరకు బృంద స్ఫూర్తితో, క్రమశిక్షణతో పనిచేసి కలెక్టరేట్ గౌరవం పెంచేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టరేట్లోని సమన్వయ, మెజిస్టీరియల్, ఎలక్షన్స్, ల్యాండ్ తదితర సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలుబీ ఉన్నతాధికారుల సూచనలు, క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలన్నారు. కలెక్టరేట్కు వెళ్తే తమకు తప్పకుండా న్యాయంజరుగుతుందనే నమ్మకంతో ప్రజలు వస్తారని.. ఆ మేరకు సిబ్బంది పనిచేయాలన్నారు. పని ఎంత చిన్నదైనా, పెద్దదైనా సమాన ప్రాధాన్యమిచ్చి, సత్వరం పూర్తిచేయాలన్నారు. విధి నిర్వహణలో ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం అనేది ఉండకూడదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసు రాజు ను వేధిస్తున్న అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి - అశోక్ సింహ యాదవ్



మాచర్ల,నవంబర్ 27 (వార్తాప్రభ) : గ్రామ సచివాలయ సర్వేయర్ ఏసు రాజు పై వేధింపులకు గురిచేస్తున్న తాళ్లపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ పై తగిన చర్యలు తీసుకోవాలనీ పట్టణంలోని స్థానిక యాదవ్ సంఘ కార్యాలయంలో యాదవ్ ఉత్థాన్ సమితి భారత్ ఏపీ సంఘ జిల్లా అధ్యక్షులు మున్నా అశోక్ సింహ యాదవ్ విలేకరుల సమావేశం డిమాండ్ చేశారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో సర్వేయర్ గా పని చేస్తున్న కేసబోయిన ఏసు రాజు ను కులం పేరుతో దూసిస్తూ, తనపై వత్తిడికి గురిచేస్తు, ఏసు రాజు అనే పేరు పెట్టుకున్నడాని తనను చులకనగా చూస్తూ వేధిస్తున్న ఆ సెక్రటరీ పై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆ సెక్రటరీ గతంలో కూడా ఒక మహిళ ఉద్యోగిపై అసభ్యంగా ప్రవర్తించిన దాఖలాలు ఉన్నాయని, ఆ సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగులను అధికారులు విచారించాలని కోరారు. యాదవులపై దాడి చేసిన, కులం పేరుతో దూషించినా సహించే ప్రసక్తేలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ప్రత్యేక చట్టం తెస్తామని పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని వీలైనంత త్వరగా బీసీల చట్టాన్ని అమలు చేయాలని కోరారు.

# కార్తీకమాసం సందర్భంగా విద్యార్థులతో నగర సంకీర్తన కార్యక్రమం





నూజివీడు,నవంబర్ 27 (వార్తాప్రభ) : నూజివీడు పట్టణంలోని తిరువూరు బస్టాండ్ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ దాచాంజనేయ స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా విద్యార్థులతో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గొంగాడ శోభనాచలం తెలిపారు. సనాతన ధర్మాన్ని పరీక్షించుకోవాల్సిన అవసరం మన అందరిపై ఉందని, అందుకే నూజివీడు పట్టణంలోని 5 నుండి 18 సంవత్సరాల పాఠశాల పిల్లలతో ప్రతిరోజు ఒక దేవాలయాన్ని సందర్శన చేయించి, వాటి విశిష్టతను వివరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు వారు చదువుతున్న తరగతులకు సంబంధించి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకా లు అందించడంతో పాటు ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపేందుకు సంబంధిత రచనలతో కూడిన పుస్తకాలను కూడా అందిస్తున్నట్లు శోభనాచలం తెలిపారు. నూజివీడు పుర ప్రముఖుల సహకారం, దైవ సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని గత 20 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపుతున్నామన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ముందు చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకుపోయాయి





నూజివీడు,నవంబర్ 27 (వార్తాప్రభ) : నూజివీడు మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో చెత్త డంపింగ్ యార్డులా తయారవుతుంది. గత ఏడాది కాలంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చెత్తను ఇతర వ్యర్థాలను బయటకు తరలించకపోవడంతో మున్సిపల్ కార్యాలయం ముందు చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకుపోయాయి. ఎన్నికల సమయంలో మున్సిపాలిటీ పరిధిలో తొలగించిన బ్యానర్లు, సైన్ బోర్డులు సైతం కార్యాలయ ఆవరణలో పడవేయడంతో ఈ ప్రాంతం చెత్త డంపింగ్ యార్డును తలపిస్తోంది. విష సర్పాలు సైతం ఈ ప్రాంతంలో సంచరించడంతో మున్సిపాలిటీకి వివిధ అవసరాల నిమిత్తం వస్తున్న ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మున్సిపల్ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచలేని, అధికారులు సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్యం ఏ విధంగా నిర్వహిస్తారన్న ప్రశ్న స్థానికుల నుండి తలెత్తుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ వ్యర్థాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణాలో ద్వైపాక్షిక సంబంధాలకు బల్గేరియా ఆసక్తి- మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్; నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణతో వాణిజ్య, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు నెలకొల్పేందుకు బల్గేరియా ఆసక్తితో ఉందని భారత్ లో ఆ దేశ రాయబారి డా.నికోలాయ్ యాంకోవ్ వెల్లడించారు. బుధవారం నాడు సచివాలయంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. ఆ దేశపు గౌరవ కాన్సులేట్, సుధీర్ ఇండియా ఇన్ ఫ్రా సిఇఒ డా. కిరణ్ కుమార్ ఆయనతో ఉన్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించి ఒక కామన్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు శ్రీధర్ బాబు అంగీకరించారు. నూతన ఆవిష్కరణలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్ లో తమ రాష్ట్రంలో అద్భుతమైన ఎకోసిస్టమ్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని శ్రీధర్ బాబు ఆయనకు వివరించారు. త్వరలో ఇరు దేశాల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేసే చర్యలు జరపాలని శ్రీధర్ బాబు చేసిన ప్రతిపాదనకు డా.నికోలాయ్ యాంకోవ్ సంసిద్ధత వ్యక్తం చేసారు. సమావేశంలో తెలంగాణా పరిశ్రమల శాఖ కమిషనర్ డా. మల్సూర్, టీజీఐఐసీ సిఇఒ వి. మధుసూదన్ లు కూడా పాల్గొన్నారు.

## “సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి”- డాక్టర్ ప్రవీణ్ కుమార్



**అడ్డగూడూర్: నవంబర్ 28 (వార్త ప్రభ)** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడ్డ గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చలికాలంలో చల్లనిగాలులు, చల్లటి వాతావరణం తో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరము, ఆయాసము, అలర్జీ, నిమోనియా శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి చలి నుండి రక్షణ పొందేందుకు పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. వేడిగా వండిన ఆహారం తీసుకోవడం, వేడి చేసి చల్లార్చి నీరు త్రాగడం ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవడం దోమలు కుట్టకుండా దోమల తెరను వాడడం సీజన్లో ఎలాంటి పండ్లు తినాలి ఏ సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలో అనే అంశాలను వివరించారు. ఆరోగ్యపరంగా ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టర్ సలహా మేరకు రక్త పరీక్ష చేయించుకొని మందులు వాడాలన్నారు.

## పాపిరెడ్డి నగర్ హుడా పార్కును ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

### పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి,నవంబర్ 27(వార్తాప్రభ):**పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కాలానికి చెందిన హూడ పార్క్ దాదాపు పూర్తి అయినందున పాదచారులకు మరియు చిన్న పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందని దీనిని త్వరితగతిన ప్రారంభించాలని పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకెపూడి గాంధీకి పాపిరెడ్డి నగర్ క్లాంటెస్టింగ్ అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. దీనికి గాను సానుకూలంగా స్పందించిన అరికెపూడిగాంధీ మాట్లాడుతూ ఈ పార్కు అందరికీ ఆనందంగా, ఆహ్లాదకరంగా వుంటుందని త్వరలో ప్రారంభిస్తానని హామి ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆయనకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డివిజన్ నాయకులు సంజీవ రెడ్డి, లక్ష్మీనారాయణ,చర్ల రామకృష్ణా రెడ్డి,మాయ రాజయ్య,సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,ఏళ్ళం నాయుడు,అబ్బులు, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,మాయ బాలనర్సయ్య, రొండ్ల మహేందర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,అశోక్,కనకయ్య,రమేష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కల్పనలో ముందు వరుసలో సింగరేణి!!

- నేటి పోటీ ప్రపంచంలో వృత్తి శిక్షణ ఒక వరం
- సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందు వరుసలో సింగరేణి సిఎస్ఆర్ ( కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిలుస్తుంది అని అన్నారు సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్. ఈ మేరకు సింగరేణి కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణ కోర్సుల సర్టిఫికెట్ ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి సేవాసమితి అధ్యక్షురాలు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు గత సంవత్సరం శిక్షణను పూర్తిచేసుకుని పరీక్షలో ఉత్తీర్ణులైన 365 మందికి సర్టిఫికెట్లు ప్రధానం చేసి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో వృత్తి శిక్షణ ఒక వరం అని తెలిపారు. అనంతరం పచ్చ రిబ్బన్ కత్తిరించి టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర 15 రకాల కోర్సుల వృత్తి శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు, సింగరేణి అధికారులు, అధిక సంఖ్యలో అభ్యర్థులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా శేరిలింగంపల్లిని తీర్చిదిద్దుతా-శాసనసభ్యులు అధికపుడి గాంధీ



**శేరిలింగంపల్లి,నవంబర్ 27 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు లో రూ. 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే హఫీజ్ పేట్ ఫ్లై ఓవర్ నుండి మై హెూమ్ జ్యువెల్ వెనుక గేట్ వరకు గల మంజీర రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు మరియు రూ. 60 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మంజీర రోడ్డు సమస్య కు నేటితో పరిష్కారం లభించింది అని నాడు 40 కోట్ల రూపాయల తో మంజీర మంచి నీటి పైప్ లైన్ పునరుద్ధరించడం జరిగినది అని,పాత పైప్ లైన్ వలన లీకేజ్ ల వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడినయి అని, మంచి నీరు వృధా కావడం వలన పాత పైప్ లైన్ స్థానంలో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది అని, సుమారు 7 కెఎం ల మేర పైప్ లైన్ మార్చడం జరిగినది అని,పైప్ లైన్ పూర్తయిన తర్వాత ఇప్పుడు ప్రజల సౌకర్యార్థం 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల తో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, చుట్టూ పక్కల కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని,మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.మంజీర రోడ్డు మరియు మైత్రి నగర్ ఫేస్ 3 కాలనీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేసారు.సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,ప్రజలకు ట్రాఫిక్ రహిత,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పీఏసీ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హఫీజ్ పేట్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ స్రవంతి ,ఏఈ ప్రతాప్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్,ఇబ్రహీం మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# లోకల్ ఆటో యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షులుగా మంగళపల్లి ప్రసాద్ కార్యదర్శిగా గుండాల రంజిత్ నియామకం



**తొర్రూర్ నవంబర్ 27(వార్తా ప్రభ)** తొర్రూర్ పట్టణ కేంద్రంలో బుధవారం జరిగిన రక్షణ లోకల్ ఆటో యూనియన్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆటో యూనియన్ అధ్యక్షులుగా మంగళపల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా గుండాల రంజిత్ ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి నరేష్ కోశాధికారిగా వేల్పుల వెంకన్న మరియు తదితర కమిటీనీ మెజారిటీ కమిటీ సభ్యుల ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ యూనియన్ యొక్క అభివృద్ధికి తోడ్పాటున అందిస్తామని, ఆటో యూనియన్ సభ్యుల యొక్క హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అందించిన యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మంగళపల్లి యాకయ్య గార యాకయ్య గుండాల వెంకన్న గార వెంకన్న చిలుక మల్లేష్ గూడెల్లి దయాకర్ బందు వెంకటేష్ గద్దల సతీష్ తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వం భరోసా కల్పించాలి



**హైదరాబాద్; నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**సమాచార హక్కుచట్టంపై ప్రభుత్వం సామాన్య ప్రజలకు భరోసా కల్పించాలని బత్తుల మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాల క్రమేణ ఆర్టీఐ యాక్ట్ చట్టం అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమాచారాన్ని వెల్లడించరు కారణం సక్రమంగా జరగాల్సిన పనులు అడ్డదారిలో జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయా శాఖల పౌరసమాచార అధికారులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటుచేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కేసుల విచారణ ప్రక్రియ నిర్వహించి దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా ప్రియ రెడ్డి,లక్ష్మి ప్రియ యాదగిరి గౌడ్,వి.దయాకర్ రెడ్డి,జి.కుమార్ యాదవ్, లగ్గొని శ్రీనివాస్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల (నవంబర్ 27) (వార్తాప్రభ ప్రతినిధి) :**జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం రొమ్మిపూర్‌లో కొనసాగుతున్న జాతీయ రహదారి 163జి పనులను పరిశీలించిన అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో మాట్లాడారు. జాతీయ రహదారి 163జి 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, జిల్లా ప్రజలు రహదారి నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్ధిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. భూమిలో పట్టాదారు, కబ్జాదారు ఇద్దరు ఉన్నట్లయితే వారి ఇరువురి సమ్మతితో ఒకరికి పరిహారం చెల్లించడం జరుగుతుందని, ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అట్టి పరిహారం సొమ్మును కోర్టులో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. భూములలో చెట్లు, బోర్లు, పైప్‌లు ఉన్నట్లయితే సంబంధిత ఫొటోలు తీసుకొని ప్రక్క భూమి రైతు వద్ద సంతకం తీసుకొని తహశిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, నిర్ధేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా పరిహారం కొరకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అనంతరం మండలంలోని షెట్‌పల్లి, గంగిపెల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ విస్తరణాధికారులను కేటాయించాలని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం క్లీనర్లను ఉంచడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు సమయంలో సంబంధిత రైతులు రశీదు జారీ చేయాలని తెలిపారు.మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల, కళాశాలతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా సందర్శించి వంట శాల, గదులు, ఆహార నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## జీ.జీ.హెచ్.లో లాపరోస్కోపిక్ శస్త్ర చికిత్సలు!!

### డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో విజయవంతమైన అపెండిసెక్టమీ



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని జనరల్ హాస్పిటల్లో లాపరోస్కోపిక్ శస్త్ర చికిత్సలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ మేరకు బుధవారం డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో లాపరోస్కోపిక్ విధానంలో అపెండసెక్టమీ ఆపరేషన్ నిర్వహించారు. ఈ మేరకు ప్రకటనలో వివరాలను వెల్లడించారు ఆసుపత్రి వర్గాలు. లాపరోస్కోపిక్ పద్ధతిలో అనేక రకాల శస్త్రచికిత్సలు చేయవచ్చు అని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్ద పెద్ద ఆపరేషన్లు సైతం అందుబాటులోకి రావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేయడం కొసమెరుపు.

## బీసీ కులవృత్తుల సంక్షేమంకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

### విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పోలాస నరేందర్

**వేములవాడ, నవంబర్ 27:(వార్తాప్రభ ప్రతినిధి)**అంతరించిపోతున్న బీసీ కులవృత్తుల సంక్షేమంకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ కు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పోలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పది జిల్లాలలో నిర్వహించిన బీసీ కమీషన్ బహిరంగ విచారణలో బీసీల స్థితి గతుల గురించి రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలలో బహిరంగ విచారణ చేపట్టడం జరిగిందన్నారు. బీసీ కమీషన్ చేపట్టిన బహిరంగ విచారణలో వివిధ బీసీ కుల సంఘాలు వారి వృత్తులలో ఏర్పడుచున్న ఇబ్బందుల గురించి ఆర్థికంగా, రాజకీయంగా,సామాజికంగా,విద్య పరంగా,ఉపాధి పరంగా ఎదుర్కొంటున్న రకరకాల ఇబ్బందులను బీసీ సంఘాల ద్వారా రాష్ట్ర బీసీ కమీషన్ చెర్మెన్ గోపిషెట్టి నిరంజన్ కు పలు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిర్వహించిన బహిరంగ విచారణలో వివిధ బీసీ కుల సంఘాల నేతల ద్వారా వచ్చిన వినతి పత్రాలను పరిశీలించి వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కమీషన్ నివేదిక సమర్పించనున్నట్లుగా దిన పత్రికల ద్వారా తెలిసిందని, బీసీ కమీషన్ తరుపున ప్రభుత్వానికి నివేధించనున్న ప్రతిపాదనలో పూర్వం నుండి వస్తున్న బీసీ కులవృత్తులు అంతరించిపోకుండా బీసీ కులవృత్తుల పైననే నేటికీ జీవనాన్ని సాగిస్తున్న బీసీ కుల వృత్తులను కాపాడుటకై బీసీ లకు జీవనోపాధి యధావిధిగా కల్పించుటకు గాను,బీసీ కులాలకు కుల వృత్తుల సంక్షేమం కొరకు ఆర్థిక కార్పొరేషన్ లను ఏర్పాటు చేయాలని,ఆర్థిక కార్పొరేషన్ లకు అధిక మొత్తంలో నిధులు కేటాయించుట కొరకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. బీసీ జనాభా ప్రాతిపదికపై రాజకీయంగా,విద్య పరంగా,ఉపాధి పరంగా, రిజర్వేషన్లను కల్పించాలని, బీసీ బాలుర,బాలికల సంక్షేమ హాస్టళ్లలో పూర్తి స్థాయి వసతులతో సౌకర్యాలను కల్పించాలని,విద్య పరంగా కూడ అన్ని సౌకర్యాలు కల్పించాలని,బీసీ కమీషన్ ద్వార రాష్ట్ర ప్రభుత్వాన్ని విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులానికి బదులుగా కాలం నెంబర్ 75,76,77,78,79, కాలాలలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కుల వృత్తులను పేర్కొన్నారు. కులవృత్తుల బదులుగా విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ బీసీ కమీషన్ కు వివిధ బీసీ కుల సంఘాలు సమర్పించిన వినతి పత్రాలన్నిటికి పరిష్కారమార్గాలు చూపిస్తారని ఆశించారు.

## విద్యార్థుల జీవితానికి పునాది నిర్మాణమే ఉద్దీపకము పుస్తకం- ఐటీడీఏ పీవో రాహుల్



**మణుగూరు నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** విద్యార్థులకు భవిష్యత్తును నిర్మించాలంటే భావితరం నుంచి పునాది నిర్మాణం జరగాలని అందుకు ఎంతో కష్టపడి శ్రమించి ఉన్నత శిఖరాలకు చేరేందుకు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉద్దీపకము అనే పుస్తకాన్ని రూపొందించినారు.మణుగూరు మండల పరిధిలోని గుట్టమల్లారం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నాడు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,పీవో రాహుల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పుస్తకం వలన ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి పేద విద్యార్థికి ఈ పుస్తకం ద్వారా జ్ఞానాన్ని అందిస్తుందని ఆ జ్ఞానం వలన ఆ విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరేందుకు ఎంతో సహాయ పడేందుకు ఉద్దీపకము అనే పుస్తక%శీ% ఎంతగానో ఉపయోగం పడుతుందనీ విద్యార్థుల భవిష్యత్తు ప్రారంభ దశలోనే బలంగా ఉంటేనే వారు ఎరువుల ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ స్వర్ణ జ్యోతి, ఎంపీఓ వెంకటేశ్వరరావు, డిడి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై మృతుడి బంధువుల ఆందోళన

**ములుగు: నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి):**ములుగు జిల్లా గట్టమ్మ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలోద్విచక్ర వాహనదారుడు వనం రాజు (45) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై కుటుంబ సభ్యుల ఆందోళనకు దిగారు. దీంతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసుల జోక్యంతో కుటుంబ సభ్యులు ధర్నా విరమించారు.

# ఎడిటోరియల్

## మహారాష్ట్రలో మళ్లీ రాజకీయ లొల్లి.. శిందే తిరుగుబాటు?

మహారాష్ట్ర ఎన్నికల్లో వరుసగా రెండోసారి రాజకీయ సంక్షోభం నెలకొంది. ఓవైపు కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారం చేయాల్సిన గడువు దగ్గరపడుతోంటే.. మరోవైపు ముఖ్యమంత్రి ఎవరన్నదీ తేలడం లేదు. నిన్నటివరకు బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడణవీస్ పేరు సీఎంగా ఖరారైనట్లేనని కథనాలు వచ్చినా.. ఇప్పుడు మళ్లీ 'పీఠ'ముడి పడినట్లుగా తెలుస్తోంది. అయితే, సీట్లు కాస్త తక్కువైనప్పటికీ మిత్రపక్షాలైన శివసేన (శిందే), ఎన్సీపీ (అజిత్ పవార్) తోడు రాకున్నా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల సత్తా బీజేపీకి ఉంది. కాకపోతే పొత్తు ధర్మం పాటిస్తూ ఆ పార్టీ కాస్త వేచిచూస్తున్నట్లుగా కనిపిస్తోంది.గత శనివారం మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. సహజంగా అయితే ఆదివారం నాటికి సీఎం ఎవరో తేలిపోవాలి. గత ప్రభుత్వంలో తక్కువ సీట్లు ఉన్నప్పటికీ.. శివసేనను చీల్చి వచ్చిన ఏక్ నాథ్ శిందేను సీఎం చేసింది బీజేపీ. ఇప్పుడు మాత్రం తమకే 130పైగా సీట్లు రావడంతో సీఎం పదవిని తీసుకోవడం ఖాయం. కాగా, శిందే మంగళవారమే తన పదవికి రాజీనామా చేశారు. దీంతో బుధవారం కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని భావిస్తున్నారు.శిందే అయిష్టంగానే వెనక్కుతగ్గినట్లు కనిపిస్తోంది. తనకు సీఎం పదవి దక్కకుంటే హోం శాఖ ఇవ్వాల్సిందేనని ఆయన పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి మహారాష్ట్రలో మొన్నటివరకు ఇద్దరు డిప్యూటీ సీఎంలు (దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్) ఉన్నారు. ఇప్పుడు ఫడణవీస్ సీఎం అయితే.. శిందే డిప్యూటీగా బాధ్యతలు చేపడతారని భావిస్తున్నారు. కానీ, శిందే హోం శాఖకు పట్టుబడుతున్నారు.ప్రభుత్వంలో పదవులు చేపట్టే విషయమై మహాయుతి కూటమిలో విభేదాలు మొదలైనట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. శిందే సీఎం పదవినే కోరుతున్నట్లు తెలుస్తోంది. లేదంటే తాను కూటమి నుంచి వైదొలగుతానని కూడా స్పష్టం చేశారట. ఫడణవీస్ ప్రభుత్వంలో కొనసాగే ఉద్దేశం లేదని తేల్చిచెప్పినట్లుగా జాతీయ మీడియా రాసుకొచ్చింది.సీఎంగా ఫడణవీస్ అభ్యర్థిత్వానికి అజిత్ పవార్ పూర్తి మద్దతు ప్రకటించారు. శిందే సేన లేకున్నా ఏమీ కాదు. మహారాష్ట్ర అసెంబ్లీలో 288 సీట్లున్నాయి. సాధారణ మెజార్టీ 145. బీజేపీకి 132 సీట్లు దక్కాయి. అంటే ఇంకా 13 మాత్రమే తక్కువ. ఎన్సీపీకి 41 సీట్లున్నాయి. శిందే సేన 57 స్థానాల్లో నెగ్గింది. ఈ లెక్కన చూస్తే ఫడణవీస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం. బీజేపీ సైతం ఈయన అభ్యర్థిత్వానికే మొగ్గుచూపుతోంది.

## ఆకుల శ్రీనివాస్ ను పరామర్శించిన మాజీ కేంద్రమంత్రి పల్లం రాజు





విజయవాడ పశ్చిమ నవంబర్ 27: (వార్తా ప్రభ ప్రతినిధి)పుత్ర శోకంతో తల్లడిల్లుతున్న ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ను కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు బుధవారం భవానిపురం లోని ఆయన స్వగృహంలో కలిసి ఓదార్చారు. భగవంతుడు శ్రీనివాస్ కు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. దివంగత డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. ఆకుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఆకుల శ్రీనివాస్ ను మాజీ పీసీసీ అధ్యక్షులు ఎన్. రఘువీరారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొలనుకొండ శివాజీ, నరహరశెట్టి నరసింహారావు తదితరులు పరామర్శించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.



కైకలూరు నవంబర్ 27 (వార్తా ప్రభ) ఈరోజు కైకలూరు మండలం, కైకలూరు ట్రావెల్స్ బంగ్లా వద్ద ముఖ్యమంత్రి సహాయనిది నుంచి మంజూరైనా చెక్కులను లబ్దిదారులకు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మరియు ఎన్డీఏ నాయకులు. పంపిణీ చేశారు.లబ్దిదా రులు,మండవల్లి మండలం గన్నవరం గ్రామస్థులు గుబిలి నాగ వెంకట వీరాంజనేయులు కు 60,858 రూపాయల చెక్కును,గుబిలి నాగమణి కు రూ.35,028 రూపాయల చెక్కును,కైకలూరు మండలం ఆలపాడు గ్రామస్థులుమండా రూప వెంకట నాగ పావని కు రూ. 5,78,148 రూపాయల చెక్కును ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అందించారు.

## బాల్య జీవితము

స్వచ్ఛమైన కాగితము
చిన్నారుల జీవితము
చేయకూడదు మలినము
కాకూడదు నాశనము
సృషిలోనే అమూల్యము
దేవుడిచ్చినది బాల్యము
వెట్టిచాకిరిలోనికిజి
నెట్టి చేయెద్దు పతనము
బాల్యమే బంగారము
జీవితాన సింగారము
తలపించేను స్వర్గము
ఉండును రక్షణ కవచము
విరజిమ్మే ఊటలా
ప్రవహించు ఆనందము
బాల్య జీవితమే
గమనిస్తే ఉషోదయము
బాల్యానికి లేవు లేవు
కులాల కుమ్ములాటలు



లేశమైనా తెలియవు
మతాల మరణహోమాలు
స్వేచ్ఛకు ఆలవాలము
పవిత్రమైన బాల్యము
భగవంతుని బహుమానము
జీవితంలో భాగ్యము

-గద్వాల సోమన్న,
9966414580

# సితార బైపాస్ వద్ద ఫుడ్ కోర్ట్ వద్దు

● బైపాస్ రోడ్డు ను 200 అడుగుల రోడ్డుగా అభివృద్ధి చేయాలి ● స్థానిక ప్రజల డిమాండ్




విజయవాడ పశ్చిమ నవంబర్ 27:(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బైపాస్ రోడ్డు సితార సెంటర్ సమీపంలో ఫుడ్ కోర్టు ఏర్పాటును విరమించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. బుధవారం బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక నివాసిత ప్రాంతాల నాయకులు పరిమి మల్లేశ్వరరావు, కటకం రామలింగేశ్వర రావు మాట్లాడుతూ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు వలన ప్రమాదాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే చుట్టూ నివాసిత ప్రాంతాలు ఉన్నందున స్థానిక ప్రజలకు ఇది ఇబ్బందికరంగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే నిత్యం ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని , ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తే ప్రమాదాల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇక్కడ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు ప్రతిపాదన వెంటనే విరమించాలని కోరారు. 1976లో బైపాస్ రోడ్డును 200 అడుగుల వెడల్పుతో గొల్లపూడి నుంచి సితార సర్కిల్ వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించి ఎక్విజేషన్ చేయడం జరిగిందన్నారు. అయితే బైపాస్ రోడ్డును 200 అడుగుల వెడల్పు న అభివృద్ధి చేయనందువలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. కావున ఈ బైపాస్ రోడ్డునకు ఇరువైపులా ఓపెన్ డ్రైవ్ లను ఏర్పాటు చేసి రోడ్డును అభివృద్ధి చేయాలని వారు కోరారు. ఈ విషయాన్ని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై సుజనా చౌదరి, నగరపాలక సంస్థ కమిషనర్, స్థానిక కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య దృష్టికి కూడా తీసుకెళ్లనున్నట్లు వారు చెప్పారు. ఈ సమావేశంలో రాంపిళ్ల వెంకటరమణ, బాలాజీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, అల్లు మధు, మల్లంపాటి కొండలరావు, దేవరపు సూర్యనారాయణ, బోనం వెంకటయ్య, రావెళ్ల నాగేశ్వరరావు, సామా వెంకటస్వామి, కె. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

● వ్యర్థ సేకరణ కోసం ఏర్పాటు చేసిన ట్రాక్టర్లను పెంచండి
● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



విజయవాడ పశ్చిమ నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండకుండా చూసుకోవాలని,ఏర్పాటు చేసిన ట్రాక్టర్లను పెంచి వ్యర్థాలను సేకరించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సత్యనారాయణపురం, సింగ్ నగర్, ఎక్సెల్ ప్లాంట్, బీసెంట్ రోడ్, పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, వ్యర్థల సేకరణకు వచ్చే ఆటో డ్రైవర్ల స్ట్రైక్ ఉన్నప్పటికీ నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి వెలితి లేకుండా చూసుకోవాలని, ఇప్పటికే పలు చోట్ల ట్రాక్టర్ల సహాయంతో వ్యర్థాలను సేకరిస్తున్నప్పటికీ, వ్యర్థ సేకరణ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ట్రాక్టర్లను పెంచి పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెహికల్ డిపో ఇన్చార్జ్ యేసు పాదం పాల్గొన్నారు.

# వడ్డెర్లకు రాజ్యసభ సీటును కేటాయించాలి

## వడ్డెర సంఘాల డిమాండ్

ఇబ్రహీంపట్నం నవంబర్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి):- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల జనాభా కలిగిన వడ్డెరలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోవడం అత్యంత బాధాకరమని రాజ్యసభ స్థానాన్ని వడ్డెర్లకు కేటాయించాలని డిమాండ్ చేశారు వడ్డెర సంఘం నాయకులు. కొండపల్లి మున్సిపాలిటీ వడ్డెర సంఘం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని పార్టీలు వడ్డెర్లకు ఎమ్మెల్యే,ఎంపీ సీట్లు ఇస్తామని ఎప్పటికప్పుడు మోసం చేస్తూ వచ్చాయని, బీసిలలో అధిక జనాభా కలిగిన వడ్డెరలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న



వడ్డెరల ఆగ్రహాన్ని పార్టీలు చూడకు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వడ్డెర సంఘం నాయకులు ఇర్ల దుర్గారావు,కుంచెం శివకృష్ణ,వాసు, వేముల నాగరాజు,మారనాధ్,తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో విద్యార్థిని పై అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి

ఇబ్రహీంపట్నం నవంబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):- విశాఖలో లా విద్యార్థినీ పై అత్యాచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం లో విద్యార్థినిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైజాగ్ లో విద్యార్థినిపై లైంగిక దాడి జరగడం దారుణమని, ఇలాంటి ఘటనలు రోజూ రోజుకు పెరిగిపోతున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా చట్టాలు పటిష్టంగా అమలు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు. మహిళల అభివృద్ధి కోసం అనేక వాగ్దానాలు చేస్తున్న అని అమలు కావడం లేదని అన్నారు. ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించినందుకు కఠినమైన చట్టాలను రూపొందించి వాటిని అమలు కోసం నిధులు కేటాయించాలని, వైజాగ్ లో విద్యార్థినిపై అత్యాచారనీకు పాల్పడిన వారినీ కఠినంగా శిక్షించాలని ప్రభుత్వన్ని కోరారు.ఈ



కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కుషాల్ కుమార్, కోటి, శంకర్, లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో మలినేని , పోతిరెడ్డి
# మాల ధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ



పామూరు నవంబర్ 27 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, భవానీ స్వాములకు, ఆంజనేయ స్వాములకు శాశ్వత అన్నదాన కార్యక్రమంలో భాగంగా మలినేని ఇంజనీరింగ్ కాలేజెస్ అధినేత మలినేని లక్ష్మయ్య, ధర్మపత్ని సుశీలవల్లి, కుమారులు మలినేని పెరుమాళ్ళు(మలినేని ఇంజనీరింగ్ కాలేజెస్ చైర్మన్) కోడలు మధురిమ, పోతిరెడ్డి తిరుపతిరెడ్డి ధర్మపత్ని నాగేంద్ర, కుమార్తె వినోదిని, కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 27వ మలినేని లక్ష్మయ్య, పోతిరెడ్డి తిరుపతిరెడ్డి వార్ల పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య లు తెలిపారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చి మట పట్టాభి స్వామి అయ్యప్ప స్వామికి మలినేని లక్ష్మయ్య, పోతిరెడ్డి తిరుపతి రెడ్డి ల పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంబాల రోశయ్య దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు సన్నిహితుల ద్వారా మలినేని లక్ష్మయ్య , పోతిరెడ్డి తిరుపతిరెడ్డి లకు అందజేశారు.

# పక్కా గృహాలను త్వరితగతిన పూర్తి చేయండి-పిడి వేణుగోపాల్



అనుమసముద్రంపేట నవంబర్ 27 (వార్తాప్రభ) మండలంలోని ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లాహౌసింగ్ పిడి వేణుగోపాల్ తెలిపారు. బుధవారం మండలంలోని అనుమసముద్రం పెద్దబ్బీపురం గ్రామాల్లోని లేఅవుట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని లేఅవుట్లను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో లేఔట్ లో వివిధ దశల్లో ఉన్న పక్కా గృహాలను లబ్ధిదారులు మార్చి 2025 కల్లా పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి హౌసింగ్ డి.ఈ.గౌస్ మొద్దిన్ హౌసింగ్ ఏ.ఈ వివేక్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఖాదర్ వలీ డేటా ఆపరేటర్ ప్రభాకర్ సచివాలయం సిబ్బంది మసూద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర సమర యోధులు, సర్దార్ మరుపిళ్ల చిట్టి 127 జయంతి వేడుకలు





విజయవాడ పశ్చిమ నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దివంగత సర్దార్ మరుపిళ్ళ చిట్టి 127 వ జయంతి కార్యక్రమాన్ని పోతిన పైడారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. చిట్టినగర్ కూడలి లోని చిట్టి కాంస్య గ్రహానికి పోతిన వెంకట మహేష్, విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి, బిజెపి నాయకులు అడ్డూరి శ్రీరామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంఎస్ బేగ్, చిట్టి మనవడు గుజ్జారి అమర్ , పోతిన బేసు కంటేశ్వరుడు , ప్రముఖ న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు , మాజీ కార్పొరేటర్ ఉత్తమ్ చంద్ బండారి , అడ్డూరి తమ్మారావ్, తమ్మిన రఘు, పిళ్లా రవికుమార్, సుఖాసి భాను, మరుపిల్ల చిన్నారావు, బంగారు నూకరాజు, సోమీ మహేష్. చిట్టి కి నివాళులు అర్పించారు.చిట్టి కాంశ్య విగ్రహానికి మేయర్ భాగ్యలక్ష్మి, పోతన వెంకట మహేష్ గజమాలని వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి పోతిన పైడరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## సర్దార్ మరపిళ్ల చిట్టి కేంద్ర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా చిట్టి 127 వ జయంతి వేడుకలు





విజయవాడ పశ్చిమ నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)స్వాతంత్ర్య సమరయోధులు, పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి, కార్మికనేత పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దివంగత సర్ధార్ మరుపిళ్ళ చిట్టి 127వ జయంతి వేడుకలు కొత్తపేటలో సర్ధార్ మరుపిళ్ళ చిట్టి కేంద్ర కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ అధ్యక్షులు పోతిన బేసికంటేశ్వరుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఈ వేడుకల్లోసీనియర్ బీజేపీ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగరవేశాను, చిట్టి చిత్రపటానికి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పూజా కార్యక్రమం నిర్వహించి, కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం, వస్త్రాలు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుల పర్సనల్ సెక్రటరీ ప్రత్తిపాటి శ్రీధర్, బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డురి శ్రీరామ్, టీడీపీ నాయకులు ఎంఎస్ బేగ్, నగరాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాయన బాబ్జి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు,చిట్టి అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

బాల బాలికలకు వివరిస్తున్న ఐసిడిఎస్ సిడిపిఓ సునీలతా





చేజర్ల నవంబరు 27 (వార్తాప్రభ) చేజర్ల జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో బాలికల చేత నెల్లూరు ఐసిడిఎస్ పిడి ఆదేశాల మేరకు ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పి.సునీలత బుధవారం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు వాటి వల్ల ఎదురయ్యే సమస్యల గురించి బాలికలకు వివరంగా తెలియజేశారు.18 సంవత్సరాల లోపు అమ్మాయిలు 21 సంవత్సరాల లోపు అబ్బాయిలు వివాహం చేసుకోరాదని అవి చట్టరీత్యా నేరం విరుద్ధమని సూచించారు. చట్టాల గురించి బాల బాలికలకు తెలియజేశారు.అలాగే బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగేలా వివరంగా తెలియజేశారు .ఈకార్యక్రమము నకు హై స్కూల్ ఇన్చార్జి ప్రధానో పాధ్యాయుడు బి ప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులు ఝాన్సీ సింధూర భార్గవి సమీమ్ హైమావతి మల్లికార్జున కిషోర్ రహమతున్నీషా అలాగే ఐసిడిఎస్ చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ సురేఖ అంగన్వాడి ఉపాధ్యాయురాలు వేణు మాధవి జ్యోతి నిర్మల జమీల దేవి భూలోకం విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ ఆర్టీసీ డిపోలో కార్తీక వనభోజన కార్యక్రమం

హనుమకొండ నవంబర్ 27 (వార్తాప్రభ) ఉద్యోగుల మానసికోల్లాసం కొరకు కార్తీక వనభోజన కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి విజయభాను తెలిపారు. ఆర్టీసీ ఎండీ ఆదేశాల మేరకు బుధవారం హనుమకొండ డిపోలో డీఎం భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ జీవిత భాగస్వామితో కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషదాయకమన్నారు.

# ఒకే వేదికపై కళాత్మక హస్త కళాఉత్పత్తులు

**- హస్తకళా ఉత్పత్తులను నేటి తరం ఆదరిస్తుండటం అభినందనీయం- మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ**
**-రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి.రేఖారాణి**

**విజయవాడ, నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**హస్తకళాభిమానులకు నాణ్యమైన కళాత్మక ఉత్పత్తులను అందించడంతో పాటు కళాకారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూపొందించిన హస్తకళా ఉత్పత్తులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి.రేఖారాణి తెలిపారు.కేంద్ర టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ప్రాయోజికత్వంతో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న లేపాక్షి గాంధీ శిల్ప్ బజార్‌ను బుధవారం కమిషనర్ రేఖారాణి సందర్శించి, హస్తకళా ఉత్పత్తులను స్వయంగా కొనుగోలు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులతో ఆమె ముచ్చటించి, వారు రూపొందించిన ఉత్పత్తుల తయారీ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన దేశం ప్రాచీన హస్తకళలు, ఘనమైన సంస్కృతీ సంప్రదాయాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. అనేకమంది హస్తకళాకారులు వారి కళా నైపుణ్యంతో రూపొందించిన కళాత్మక ఉత్పత్తులను నేటితరం ఆదరించడం అభినందనీయమన్నారు. నరసాపురం లేస్ అల్లికలకు భౌగోళిక గుర్తింపు (జీఐ) ట్యాగ్ లభించడం ఆనందం కలిగిస్తుందని మనందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలకు జీవంపోసి వాటిని భావితరాలకు అందించాలంటే హస్తకళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. మన రాష్ట్రానికి చెందిన కళా ఉత్పత్తులతో పాటు పలు రాష్ట్రాల్లో తయారైన అనేక కళారూపాలను ఒకేవేదికపైకి తీసుకొచ్చి వినియోగదారులకు



అందించేలా ప్రదర్శన, అమ్మకాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చేనేత వస్త్ర ప్రదర్శనలను ఎంతగానో ఆదరిస్తున్నారని, అదేవిధంగా లేపాక్షి హస్తకళా ప్రదర్శనను కూడా ఆదరించి కళాకారులకు మరింత జీవనోపాధి కల్పించేందుకు వినియోగదారులు ముందుకురావాలని ఆమె కోరారు.

**ఇప్పటివరకు రూ. 40 లక్షల అమ్మకాలు: ఏపీ హెచ్‌డీసీ లిమిటెడ్‌ఎండీ ఎం.విశ్వ** ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీ హెచ్‌డీసీ) లిమిటెడ్ వీసీ, ఎండీ ఎం.విశ్వ మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన ప్రారంభమైన లేపాక్షి గాంధీ శిల్ప బజార్ ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తోందన్నారు. ఇప్పటివరకు రూ. 40 లక్షల అమ్మకాలు జరిగినట్లు




తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ వరకు ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని.. ఈ ప్రదర్శనలో టెక్స్టైల్స్, ఎంబ్రాయిడరీ, గ్రాస్ లీఫ్, ఇమిటేషన్ జ్యువెలరీ, కార్పెట్స్, లెదర్ ఆర్టికల్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, టై అండ్ డై చీరలు, ఉడ్ కార్వింగ్, లేస్ బ్యాగులు, డ్రెస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు, కలంకారీ ప్రింట్స్ వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడీ అపర్ణ లక్ష్మి, లేపాక్షి మేనేజర్ మహంకాళి సురేష్, హెచ్పీఓ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరులో జాయింట్ కలెక్టర్ తనిఖీలు



**తిరువూరు-నవంబర్ -27,(వార్తప్రభ )**జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా బుధవారం తిరువూరు రైతుబజారును ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణంలో అధిక ధరలకు కూరగాయలు, సరుకులు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో వినియోగదారులను జేసీ విచారించారు. స్టాల్స్ వద్ద ధరల పట్టిక సక్రమంగా నిర్వహించట్లేదని, ప్రభుత్వం సబ్సిడీపై అందించే టమాటా, నూనె విక్రయాలకు సంబంధించిన స్టాకు రిజిస్టర్లు లేవని గుర్తించారు. ఎస్టేట్ అధికారి అందుబాటులో లేకపోవడంతో జేసీ అడిగిన ప్రశ్నలకు స్టాల్స్ నిర్వాహకులు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో రైతు బజారులో అస్తవ్యస్త పరిస్థితులను స్థానిక అధికారులు గమనించలేకపోవడంపై పౌరసరఫరాల డీటీ శ్వేతపై జేసీ అసహనం వ్యక్తం చేశారు. రైతుబజారును స్థానిక అధికారులు తరచు తనిఖీలు చేయకపోవడంతో వినియోగదారులకు నష్టం చేకూరుతుందన్నారు. స్టాల్స్ ను కేటాయించడంలో నిబంధనలు పాటించట్లేదని పలువురు ఫిర్యాదు చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారిణి కే మాధురి, తహసిల్దార్ జి లక్ష్మి, నగరపంచాయతీ కమిషనర్ జీ లోవరాజు, జిల్లా పౌరసరఫరాల మేనేజరు సతీష్, మార్కెటింగ్, సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.
**ధాన్యం కొనుగోలుపై సమీక్ష:-**ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరిస్తున్న విధానాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా తిరువూరులో సమీక్షించారు. స్థానిక వాహినీ ఇంజనీరింగ్ కళాశాలలో డివిజన్ స్థాయిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తహసీల్దార్లు. పౌరసరఫరాల అధికారులు, సహకార శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు మద్దతు ధర లభించే విధంగా అధికారులు కృషి చేయాలని జేసీ సూచించారు. తిరువూరు మండలంలోని వావిలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం అక్కడి రైతులతో మాట్లాడారు.

## శ్రీ మద్భాగవత సప్తాహ ప్రవచనం



**తిరువూరు, నవంబర్ -27,(వార్తప్రభ )**తిరువూరు శ్రీ కోదండ రామాలయం నందు ఈనెల 26 నుంచి డిసెంబర్ 3 వరకు శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచనం కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు కొల్లిపర సుబ్బారావు తెలిపారు. శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీమద్భాగవత మహోత్సవంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబల రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో భాగవత సప్తాహం, శ్రీశ్రీశ్రీ అహోబల రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ద్వారా శ్రీరాముని సన్నిధిలో శ్రవణం శ్రీశ్రీశ్రీ స్వామి వారి ప్రవచన కార్యక్రమం జరుగుతుందని సుబ్బారావు పేర్కొన్నారు. ఈనెల 27న శ్రీమద్భాగవత ప్రవచనంతో ప్రారంభమై డిసెంబర్ 3న రుక్మిణి కళ్యాణ మహోత్సవంతో ముగుస్తుందని వివరించారు. శ్రీ కోదండ రామాలయ ప్రధాన అర్చకులు బికే వెంకట గోపాలకృష్ణమాచార్యులు పర్యవేక్షణలో జరుగుతున్న ఈ మహోత్సవానికి భక్తులందరూ విచ్చేసి శ్రీశ్రీశ్రీ స్వామి వారి ప్రవచనంతో తరించాలని కొల్లిపర సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. జై శ్రీమన్నారాయణ.

## కార్మిక నేత రామారావును సన్మానించిన పంపు,ఎలక్ట్రికల్ సెక్షన్ కార్మికులు.



**సత్తుపల్లి, నవంబర్ -27,(వార్తప్రభ )** జె. వి. ఆర్. ఓపెన్ కాస్ట్ ఐ. యన్.టి. యు.సి పిట్ సెక్రటరీ నీలపాల రామారావు కష్టాన్ని అతను యూనియన్ పరంగా చేసిన కృషి ని గుర్తించి ఐ. యన్.టి. యు.సి సెంట్రల్ కమిటీలో "సెంట్రల్ సెక్రటరీ" గా స్థానం పొందారు . ఈ సెంట్రల్ సెక్రటరీ పోస్ట్ వచ్చినందుకు గాను జె. వి. ఆర్ ఓసీ లోని పంప్ ఎలక్ట్రికల్ సెక్షన్ రాజు ఆధ్వర్యంలో పంపు మరియు ఎలక్ట్రికల్ సెక్షన్ ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. ఈ యొక్క సన్మానం చేసినందుకు గ పంపు మరియు ఎలక్ట్రికల్ సెక్షన్ కార్మిక సోదరుల అందరికి ధన్యవాదములు తెలియజేసినా రామారావు . అలాగే నా పై నమ్మకం తో ఈ యొక్క సెంట్రల్ సెక్రటరీ పోస్ట్ వచ్చినందుకు గాను జనక్ ప్రసాద్ సెక్రటరీ జనరల్, మినిమమ్ వెజ్ బోర్డు మెంబర్, త్యాగరాజన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, ఆల్బర్ట్ జనరల్ సెక్రటరీ, రజాక్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కు ధన్యవాదములు తెలియజేయండం జరిగింది. ఈ యొక్క సన్మాన కార్యక్రమం లో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ నర్సింహారావు, ఐఎన్టీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటేశ్వరరావు, పంప్,ఎలక్ట్రికల్ సెక్షన్ ఉద్యోగులు మురళి కృష్ణ,తులసయ్య,రామమూర్తి, ఉప్పలయ్య ,వెంకట్రావు,రాజు, విజయ్,సత్యనారాయణ,బాణాల వెంకటేశ్వర్లు,కృష్ణ,ముత్తారవు, వినయ్,రాము ,రాజారామ్,సాల్లా శ్రీను,ఆవుల శ్రీను,పి . రాము,విజయభాస్కర్,సంజీవ్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ



**తిరువూరు-నవంబర్ -27,(వార్తప్రభ )**స్థానిక కోర్టులో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా న్యాయవాదులు బుధవారం ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మోతీలాల్ బాల్య వివాహాల నిరోధక చట్టాలను గురించి వివరించారు. కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, న్యాయవాదుల గుమాస్తాలతో బాల్య వివాహాలను నిరోధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకదాని లక్ష్మీనారాయణ, ఏపీపీ బడేమియా, ఏజీపీ రాము, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉద్యోగులచే సీడ్ యాప్ చైర్మన్ దీపక్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**విజయవాడ: నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** సీడ్ యాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి 53వ పుట్టిన రోజు వేడుకలను సీడ్ యాప్ కార్యాలయంలో మంగళ వారం ఉద్యోగులు పెద్ద ఎత్తున నిర్వహించారు. విజయవాడ ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో ఉన్న సీడ్ యాప్ కార్యాలయంలో ఆ సంస్థ ఉద్యోగులతో పాటు సెర్ప్, ఆప్కాస్, ఆర్టీసీ సంస్థలకు చెందిన ఉద్యోగులు పెద్ద ఎత్తున దీపక్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేశారు. ఆయన ఆఫీసులో అందుబాటులో లేకపోయినా అభిమానంతో వివిధ సంస్థలకు చెందిన ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున ఆయన పుట్టిన రోజు వేడుకలు జరపడం విశేషం.. ఆయన సంస్థ కోసం చేసే మంచి పనులతోపాటు ముఖ్యమంత్రి రాష్ట్రంలో యువతకు కల్పిస్తానన్న 20 లక్షల ఉద్యోగాల కోసం ఇప్పటికే ఆయన అనేక పరిశ్రమలతో యువతను అనుసంధానిస్తున్నారు. సీడ్ యాప్ సంస్థ ద్వారా పరిశ్రమతో రాష్ట్ర యువతను మమేకం చేస్తున్నారు. వారికి స్కిల్ శిక్షణ అందించి మెరుగైన ఉపాధి కల్పించడం ద్వారా మంచి జీవితాలను అందించేందుకు దీపక్ రెడ్డి చేస్తున్న కృషిని ఉద్యోగలు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులు దీపక్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా రాష్ట్రాభివృద్ధికి, యువతకు అనేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు..

## ఉచిత కళ్ళజోళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్ నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అధ్వర్యంలో ప్రతీ సంవత్సరం నిర్వహించే క్రియ శీలక సభ్యుల, కూటమి సభ్యుల,4వ కార్తీక వన సమారాధనలో అంజు ఐ కేర్ వారిచే కంటి వైద్య పరీక్షలు 400 మందికి నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో కళ్ళ జోళ్ళు అవసరమైన వారికి తదేకం ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో 208 మందికి సుమారు లక్ష రూపాయలు విలువ చేసే కళ్ళ జోళ్ళు ఏర్పాటు చేసారు.వాటిని పంపిణీ చేసే కార్యక్రమం కాకినాడ గొడారిగుంటలో గల జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) స్వగృహం వద్ద ఆయన చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ పార్టీ క్రియ శీలక సభ్యులు,వారి కుటుంబ సభ్యులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి పార్టీ వారికి అండగా ఉంటుందని బరోసా కల్పించే విధంగా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

## ఘనంగా ముగిసిన ఎం.ఎస్.ఎన్. చారిటీస్ వన సమారాధన మహోత్సవం.



**కాకినాడ :నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**దేవదాయ ధర్మదాయ శాఖ, శ్రీ ఎం.ఎస్.ఎన్. చారిటీస్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు ఆధ్యాత్మిక వాతావరణంలో "కార్తీక వన సమారాధన మహోత్సవం" ఘనంగా నిర్వహించడమైనదని చారిటీస్ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వాహణాధికారిణి కె.విజయలక్ష్మి తెలిపారు.తొలుత దేవదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డీఎల్వి రమేష్ బాబు, చారిటీస్ చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త మల్లాడి కార్తీక్ నాయకర్, ఇతర ఎండోమెంట్ శాఖ అధికారుల సమక్షంలో వేద పండితులు, పురోహితులచే శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత సంగమేశ్వర స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం వన సమారాధన ఘనంగా ప్రారంభించడమైనదని ఈవో తెలిపారు ఈ సందర్భంగా 'అన్న సమర్పణ' కార్యక్రమానికి దేవస్థానం పరిసర ప్రాంత భక్తులు సుమారు 1000 మంది పాల్గొనడమైనదని, వీరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేశామని, చారిటీస్, విద్యా సంస్థల సిబ్బంది సహకారంతో, భవానీలు, అయ్యప్ప స్వామి భక్తుల భజన బృందాల భక్తి పాటల నడుమ అహ్లాదకర భక్తి పూరిత వాతవరణంలో వన సమారాధన మహోత్సవం విజయవంతంగా ముగిసిందని ఈవో విజయలక్ష్మి తెలియజేశారు.ఈ మహోత్సవంలో చారిటీస్ పూర్వ ధర్మకర్త పొన్నమండ విజయ్‌కుమార్, విద్యా సంస్థల ప్రిన్సిపాల్ లు ఉషారాణి, ఎస్. విజయకుమారి, హెడ్ మాస్టర్ లు ఎం.సుబ్రహ్మణ్యం, బి.గంగాధర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పురప్రముఖులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆయాల ధర్నా




**తిరువూరు, నవంబర్ -27,(వార్తప్రభ )::**ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాలకు గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఆయాల సంఘం ఆధ్వర్యంలో తిరువూరు ఎంఈవో కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేశారు. సంఘ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో పని చేసే ఆయాలకు నెలల తరబడి సొమ్ము పెండింగ్ లో ఉంచడం శోచనీయమన్నారు. వెంటనే వారి జీతాలను బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని, ఏడాదికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఆయాలను అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనం 11500 చెల్లించాలని, నెలకు రెండు రోజులు సాధారణ సెలవు ఇవ్వాలని కోరుతూ ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

## విధి నిర్వహణలో రాజ్యాంగ సిద్ధాంతాలకు కట్టుబడి ఉందాం.

**కార్మిక శాఖ ఉప కమిషనర్ ఆశారాణి.**



**విజయవాడ,నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** విజయవాడ ఉప కార్మిక కమిషనర్ వారి కార్యాలయంలో 26 నవంబర్ 2024న, భారత రాజ్యాంగ ఆమోదం జరిగి 75 సంవత్సరములు అయిన సందర్భముగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ఉప కార్మిక కమిషనర్ శ్రీమతి సిహ్.ఆశ రాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రాముఖ్యత కలిగిన భారత సంవిధానము చదవడం ద్వారా రాజ్యాంగ సిద్ధాంతాలకు మనమంతా కట్టుబడి ఉండాలని పునరుద్ఘాటించారు. భారత రాజ్యాంగం పట్ల గౌరవం చూపడం దేశ ప్రజల హక్కు, సమానత్వం మరియు స్వేచ్ఛను పరిరక్షించడంలో తమ పాత్రను మరింత బలపరిచే దిశగా ఉండాలని కార్యాలయ సిబ్బందికి సూచించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనరలు, సహాయ కార్మిక అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. భారత రాజ్యాంగ ఆవిర్భావాన్ని పురస్కరించుకుని, అందరూ తమ బాధ్యతలను మరింత నిబద్ధతతో నిర్వహించాలని సూచించడమైనది

## ఇంటింటికీ టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయాలి

**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇంటింటికీ వెళ్లి టీడీపీ సభ్యత్వం ప్రాముఖ్యతను వివరించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నారు. కొండపల్లి టీడీపీ కార్యాలయంలో బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్ చార్జిలు, క్లస్టర్ ఇన్ చార్జిలు, కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు సభ్యత్వ నమోదుపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో గడప గడపకు వెళ్లి సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. సభ్యత్వ నమోదులో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. సదస్సులో టీడీపీ పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు, చెన్నుబోయిన చిట్టిబాబు, క్లస్టర్ ఇన్ చార్జి చుట్టుకుదురు వాసు, చనమోలు నారాయణ, రావి ఫణి, మైలా సైదులు, పులి దాసు, మిక్కిలి విజయ్ కుమార్, ఎం.డి.అఫ్సర్, ఎం.సాంబమూర్తి, కొత్తపల్లి ప్రకాష్, పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## సర్వే ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**అదిలాబాద్ నవంబర్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి):.**సమగ్ర కులగణన ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక,ఆర్థిక , పరిస్థితుల విశ్లేషణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను డిసెంబర్ 1 నాటికి ఆన్లైన్ లో పూర్తి చేయాలనీ,బుధవారం నేరడిగొండ ఎంపిడిఓ,తహసీల్దార్ కార్యాలయంలలో కొనసాగుతున్న ఆన్లైన్ నమోదు ప్రక్రియను జిల్లా పాలనాధికారి రాజర్షి షా పరిశీలించారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్లో వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి,వారికి పలు సూచనలు చేశారు.ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరాలను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని,వివరాల నమోదులో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తేవాలని, సకాలంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ, సర్వే సందర్భంగా సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో వేగవంతంగా నమోదు చేయాలని, మున్సిపాలిటీలు,మండలాల్లో వివరాల నమోదు జరుగుతోందని, వచ్చే నెల 1వ తేదీ వరకు డేటా ఎంట్రీని పూర్తి చేయాలని ఆదేశించారు.తప్పిదాలకు తావులేకుండా అధికారుల పర్యవేక్షణలో,ఎన్యూమరేటర్ల సమక్షంలో ఆపరేటర్ల చే వివరాలు నమోదు చేయించాలని అన్నారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ కలిమ్, ఎంపిడిఒ,ఆపరేటర్లు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

